# విశ్వ శాంతి స్కూల్లో వీడ్కోలు హంగామ...




కోరుట్ల ఏప్రిల్ 14 (ఉదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ విశ్వశాంతి హై స్కూల్లో 9వ తరగతి విద్యార్థులు 10వ తరగతి వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు సమావేశంలో పాల్గొన్న వక్తలు మాట్లాడుతూ విద్యార్థులు 10వ తరగతి పూర్తి చేసుకొని ఉన్నత చదువుల కోసం వెళుతున్నారని ఇంటర్ మీడియట్ విద్య అనేది చాలా కఠినమైనదని విద్యార్థులు తల్లిదండ్రులను గురువులను గౌరవిస్తూ కష్ట పడి కాకుండా ఇష్ట పడి చదుకోవాలని తల్లిదండ్రుల గురువుల పేరు నిలబెట్టాలని కోరారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమకు పాఠశాల తో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకొంటూ మేము ఎక్కడికి వెళ్లిన తాము విద్యాభ్యాసం చేసిన పాఠశాల ను గురువులను మర్చిపోమన్నారు విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి ఈకార్యక్రమంలో కరస్పాండెంట్ బ్రహ్మన్నగారి శంకర్ శర్మ ప్రధాన వక్త బట్టు హరి కృష్ణ ప్రిన్సిపాల్ కిరణ్ డైరెక్టర్స్ పాలెపు రామ కృష్ణ శర్మ చీటీ సత్యంరావు గంగిశెట్టి కృష్ణ కటుకం రాజేష్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు

# జాతీయ అగ్నిమాపక దినోత్సవం...

## అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ... ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్



జగిత్యాల ఏప్రిల్ 14 (ఉదయం ప్రతినిధి) జాతీయ అగ్నిమాపక దినోత్సవం సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్ లో తెలంగాణ ఫైర్ డిజాస్టర్ రెస్పాన్స్ ఎమర్జెన్సీ సివిల్ డిఫెన్స్ అగ్నిమాపక వారోత్సవాలు పోస్టర్ ను ఆవిష్కరించిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అగ్ని ప్రమాదం నివారణకు ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలని ప్రతి ఒక్కరికి అగ్ని ప్రమాదం తీసుకోవాల్సిన జాగ్రత్తలు ప్రమాదం జరిగితే చేపట్టాల్సిన చర్యలు పై అవగాహన తప్పనిసరి అన్నారు గృహ నిర్మాణాలు స్కూల్ వ్యాపార కాంప్లెక్ల అనుమతుల్లో అగ్ని ప్రమాద నివారణ చర్యలు చేపట్టిన తర్వాతనే అనుమతులు ఇవ్వాలన్నారు వేసవిలో రైతులు ప్రజలు అందరూ ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అప్పుడే అగ్ని ప్రమాదాలను నివారించవచ్చునన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఓ కృష్ణకాంత్ ఎల్ ఎఫ్ రవీందర్ జి మదు నాయకులు కోలగని సత్యం శరత్ రావు ప్రభాత్ సింగ్ ఠాగూర్ ఆరుముల్ల పవన్ రంగు మహేష్ వెంకటేష్ శ్రీరామ్ భిక్షపతి చిట్ల మనోహర్ ప్రవీణ్ రావు లవ కుమార్ అధికారులు మల్లేశం వెంకటేశ్వర్ అగ్నిమాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# సన్న బియ్యం లబ్ధిదారు ఇంట్లో భోజనం...

కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు



కోరుట్ల ఏప్రిల్ 14 (ఉదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గత శాసనసభ ఎన్నికల్లో ప్రజలందరికీ కూడా సన్నబియ్యం పంపిణీ చేస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన దానికి కట్టుబడి రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టిందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు నియోజకవర్గ కేంద్రమైన కోరుట్ల పట్టణంలోని సన్న బియ్యం లబ్ధిదారు ద్యావన పల్లి గంగ ఇంటిలో సోమవారం భోజనం చేసిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన ప్రతి హామీని అమలు చేసి తీరుతుందన్నారు ఈకార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు తో పాటు కోరుట్ల మండల పట్టణ కాంగ్రెస్ పార్టీల అధ్యక్షులు కొంతం రాజం తిరుమల గంగాధర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఎలేటి మహిపాల్ రెడ్డి మాజీ కౌన్సిలర్ ఎంబెరి నాగభూషణం ఏంబేరి సత్యనారాయణ నేమూరి భూమయ్య చిటిమెల్లి రంజిత్ గుప్తా బొల్లె నర్సయ్య చిలువేరి విజయ్ అయిండ్ల గణేష్ తెడ్డు విజయ్ తదితరులు పాల్గొన్నారు

# కోరుట్ల నియోజకవర్గంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలు...

## జయంతి ఉత్సవాల్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు



కోరుట్ల ఏప్రిల్ 14 (ఉదయం ప్రతినిధి) నవభారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు కోరుట్ల నియోజకవర్గంలోని కోరుట్ల మెట్పల్లి పట్టణాలతో పాటు పలు గ్రామాలలో మండల కేంద్రాలలో జరిగిన జయంతి వేడుకల్లో జువ్వాడి కృష్ణారావు పాల్గొన్నారు ఇబ్రహీంపట్నం మండలంలోని కేశపూర్ గ్రామంలో జరిగిన డాక్టర్ అంబేద్కర్ నూతన విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు అంతకుముందు కోరుట్ల పట్టణంలో కొత్త బస్టాండ్ సమీపంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు నివాళులర్పించిన అనంతరం కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో మొక్కలు నాటారు అనంతరం మెట్పల్లి పట్టణంలోనూ జరిగిన కార్యక్రమంలో పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు మెట్టుపల్లి మండలం వెల్లుల్ల లో జరిగిన అంబేద్కర్ జయంతి అన్నదానకార్యక్రమంలో పాల్గొన్నారు ఈకార్యక్రమంలో జువ్వడి కృష్ణారావు తో పాటు కోరుట్ల కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్ష ఉపాధ్యక్షులు బోరిగం రాజు ఏల్లల వెంకటరెడ్డి జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షులు నాయిని సురేష్ జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీసెల్ అధ్యక్షులు గడ్డం వెంకటేశం గౌడ్ కోరుట్ల మెట్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం తిప్పిరెడ్డి అంజిరెడ్డి కోరుట్ల మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అన్నం అనిల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి నేమూరి భూమయ్య జట్టి లింగం దేవేందర్ బుస రాజేశ్వర్ రమేష్ రామరాజు పురుషోత్తం షేక్ మహ్మద్ పూదరి నర్సాగౌడ్ ఎండి రైసొద్దీన్ పూదరి రాము సురేష్ కొంతం నవీన్ లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయునికి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సన్మానం...



కోరుట్ల ఏప్రిల్ 14 (ఉదయం ప్రతినిధి) కోరుట్ల మండలం సంఘం గ్రామంలో 1983 సంవత్సరం నుండి 1991 సంవత్సరం వరకు ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న పూర్వ విద్యార్థులు గెజిటెడ్ ఉపాధ్యాయులుగా ఉద్యోగ విరమణ పొందిన నల్ల శంకరును ఆదివారం రాత్రి ఆత్మీయ సన్మాన సభ ఏర్పాటు చేసి సత్కరించారు అనంతరం శంకర్ మార్గ నిర్దేశంలో ఎంతో మంది విద్యార్థులు ఉన్నత స్థానాల్లో స్థిరపడ్డారు వారంతా కలిసి శంకర్ ను సత్కరించారు చిన్న నాటి పాఠశాల జ్ఞాపకాలు విద్యార్థుల పట్ల శంకర్ చూపిన శ్రద్ధ ను గుర్తు చేసుకున్నారు గ్రామానికి శంకర్ కు 42 సంవత్సరాల అనుబంధం ఎక్కడ పని చేసిన సంగెం విద్యార్థుల పట్ల శంకర్ చూపిన శ్రద్ధను గుర్తుచేసుకున్నారు 1983లో సంఘంలోనే ఉపాధ్యాయ వృత్తి ప్రారంభించారు నల్ల శంకర్ పక్క గ్రామాలైన నాగులపేట హైస్కూల్లో మార్చి 31న ఉద్యోగ విరమణ పొందారు ఈ కార్యక్రమంలో వనతడుపుల రమేష్ చిప్ప జగదీష్ జక్కని ధనుంజయ దూదవేణి భూమయ్య నల్ల శంకర్ నల్ల రాజయ్య పడాల శశిధర్ అన్నం రవి తదితరులు పాల్గొన్నారు

# సామాజిక న్యాయం సమాన హక్కులు స్వేచ్ఛ గౌరవం కలిగిన అప్పుడే అంబేద్కర్ ఆశయాలు నెరవేరినట్టు...

## అంబేద్కర్ మాదిగ యువజన సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం...



కోరుట్ల ఏప్రిల్ 14 (ఉదయం ప్రతినిధి) స్వతంత్ర భారతదేశంలో సామాజిక న్యాయం సమాన హక్కులు స్వేచ్ఛ గౌరవం బడుగు బలహీన వర్గాలకు దక్కినప్పుడే భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలు కన్న కలలు నెరవేరినట్లుగా అవుతాయని దళిత సంఘాల నాయకులు పేర్కొన్నారు సోమవారం పట్టణంలోని అంబేద్కర్ మాదిగ యువజన సంఘం ఆధ్వర్యంలో బాబాసాహెబ్ 134వ జయంతోత్సవం సందర్భంగా మాదిగ సంఘ భవనంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతోత్సవాన్ని నిర్వహించారు అనంతరం జై భీమ్ లు అంటూ నినాదాలు చేస్తూ ఒకరి నొకరు స్వీట్లు తినిపించుకొని సంబరాలు జరుపుకున్నారు అనంతరం కోరుట్ల శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో పేదలకు అన్నప్రసాదం అందజేశారు ఈసందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం కల్పిస్తూ భారతదేశ అభివృద్ధికి అభివృద్ధికి పాటుపడిన వ్యక్తి గా అభివర్ణించారు భారతీయ సమాజంలో కూడా దళితులు పేదలు మహిళలకు సమాజంలో సమాన గౌరవం కల్పించే దిశగా రాజ్యాంగ కల్పన చేసిన వ్యక్తి గా కొనియాడారు భారత రాజ్యాంగ నిర్మాత గా మాత్రమే కాకుండా సామాజిక సమానత్వం స్వాతంత్రం విద్య శ్రామిక హక్కుల కోసం పోరాడిన గొప్ప వ్యక్తి అని అన్నారు సమాజాభి వృద్ధికి దిక్సూచిగా నిలుస్తాయని ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయాలను అనుసరిస్తూ సమానత్వంతో కూడిన సమాజా నిర్మాణానికి కృషి చేయాలని ఈ సందర్భంగా కోరారు ఈ కార్యక్రమంలో మోర్తాడ్ లక్ష్మీనారాయణ చెట్టుపెల్లి లక్ష్మణ్ చిట్యాల లక్ష్మణ్ తెడ్డు రాజం చిట్యాల భూమయ్య శనిగరపు రాజేశం చిట్యాల లచ్చయ్య చిట్యాల శ్రీనివాస్ బెక్కం అశోక్ యాటం కృష్ణ చిట్యాల సాయి కృష్ణ చిట్యాల ప్రభాకర్ దొబ్బల వెంకటేష్ తెడ్డు గంగారం బొల్లె రమేష్ తాళ్ల పెల్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు

# అంబేద్కర్ జయంతి వేడుకల్లో సురభి నవీన్ కుమార్



కోరుట్ల ఏప్రిల్ 14 (ఉదయం ప్రతినిధి) సమ సమాజ స్వాప్నికుడు దళిత బహుజన వర్గాల ఆశాజ్యోతి భారత రాజ్యాంగ నిర్మాత భారత రత్న డాక్టర్ భీమ్ రావ్ రాంజీ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా మేట్ పల్లి పట్టణ అంబేద్కర్ పార్క్ లో గల అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించి ఆయనను స్మరించుకున్న భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ అనంతరం ఆయన మాట్లాడుతూ సమసమాజ స్థాపనకై అహర్నిశలు పాటుపడుతూ భారత రాజ్యాంగాన్ని రచించిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని అన్నారు ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ తో పాటు బీజేపీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు బీజేపీ కోరుట్ల అసెంబ్లీ కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్ గౌడ్ బీజేపీ మేట్ పల్లి పట్టణ అధ్యక్షులు బోడ్ల రమేష్ భారతీయ జనతా పార్టీ భారతీయ జనతా యువ మోర్చా వివిధ మోర్చా ల పదాధికారులు సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన గోళ్ళ రమేష్



హైదరాబాద్,ఏప్రిల్14(ఉదయం పతినిధి): ప్రపంచంలోనే గొప్ప మేధావి భారత రాజ్యంగ నిర్మా త భారతరత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గారి 134 వ జయంతి సందర్భంగా హైదరాబాద్ ట్యాంక్ బండ్ దగ్గర అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన గోళ్ళ రమేష్ స్మాలమీడియా రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు ఓ యూ జేఏసీ చైర్మెన్ ఎర్రుల నగేష్ తదితరులు పాల్గొన్నారు

# అంబేడ్కర్ జయంతి వేడుకల్లో గోపాల్ రెడ్డి



కోరుట్ల ఏప్రిల్ 14 (ఉదయం ప్రతినిధి) కథలపూర్ మండలం చింతకుంట సిరికొండ గ్రామాల్లో భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ వేములవాడ నియోజకవర్గ నాయకులు భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు కోడిపెల్లి గోపాల్ రెడ్డి భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు మాల్యాల మారుతి బిజెపి సీనియర్ నాయకులు వెంకటేశ్వర్ రావు మహేష్ బిజెపి నాయకులతో యువజన సంఘాల వారితో కలిసి పూలమాల వేసి మహనీయునికి నివాళులర్పించారు

# అంబేద్కర్ జయంతి వేడుకలు



కోరుట్ల ఏప్రిల్ 14 (ఉదయం ప్రతినిధి) కథలాపూర్ మండలం పోతారం గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా సోమవారం ఆయన విగ్రహం వద్ద కొబ్బరికాయ కొట్టి పూలమాల వేసి నివాళు లర్పించిన పోతారం మాజీ ఎంపీటీసీ కథలాపూర్ మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చెర్ పర్సన్ పులి శిరీష హరిప్రసాద్ ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ధర్మపురి జలంధర్ మాజీ వార్డు మెంబర్ బత్తుల చంద్రశేఖర్ కార్యదర్శి రాజేష్ ఫీల్డ్ అసిస్టెంట్ ముస్కెం గంగ లక్ష్మణ్ గ్రామ పెద్దలు కల్లూరి మల్లేష్ యాదవ్ దాసరి రవి శంకర్ నాయక్ శాపాయి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు

# అంబేడ్కర్ జయంతి వేడుకల్లో గోపాల్ రెడ్డి



కోరుట్ల ఏప్రిల్ 14 (ఉదయం ప్రతినిధి) కథలపూర్ మండలం చింతకుంట సిరికొండ గ్రామాల్లో భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ వేములవాడ నియోజకవర్గ నాయకులు భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు కోడిపెల్లి గోపాల్ రెడ్డి భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు మాల్యాల మారుతి బిజెపి సీనియర్ నాయకులు వెంకటేశ్వర్ రావు మహేష్ బిజెపి నాయకులతో యువజన సంఘాల వారితో కలిసి పూలమాల వేసి మహనీయునికి నివాళులర్పించారు

# డా. బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన గాడ్ మినిస్ట్రీస్ సభ్యులు

## అంబేద్కర్ జయంతి సందర్భంగా నవభారత నిర్మాతకు నివాళులర్పించారు.



తిరుపతి, ఏప్రిల్ 14 (ఉదయం ప్రతినిధి). గాడ్ మినిస్ట్రీస్ సభ్యులు భారత రాజ్యాంగ నిర్మాత, సమానత్వానికి నూతన ప్రేరణగా నిలిచిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అంటరానివారిని మనుషులుగా చేసి, ఈ భూమి మీద సూర్యుని కింద జీవించే ప్రతి ఒక్కరూ సమానులని చాటి చెప్పిన నవభారత నిర్మాత, మానవాళికి వెలుగునిచ్చిన మహాపురుషుడు డాక్టర్ అంబేద్కర్ గారికి ఆయన 134వ జయంతి సందర్భంగా ఈ నివాళులు అర్పించామని సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్ పర్సన్ ఆకుల భారతి మాట్లాడుతూ ప్రజాస్వామ్యం, మానవత్వం విలువలను కాపాడడమే అంబేద్కర్ గారి ముఖ్య ఉద్దేశం అని ప్రజాస్వామివాదులకు, మానవతావాదులకు ఆయనే గొప్ప ప్రేరణ అని అన్నారు . తద్వారా అంబేద్కర్ గారి ఆలోచనలను నేటి తరానికి గుర్తు చేస్తూ, సమాజంలో మార్పు కోసం ప్రతి ఒక్కరూ కలిసిపని చేయాల్సిన అవసరాన్ని మళ్లీ గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో గాడ్ మినిస్ట్రీస్ ట్రస్ట్ సభ్యులు ఆకుల మురళీమోహన్, నాగార్జున, మీనా, పుష్పలత, లక్ష్మి, పవిత్ర తదితరులకు పాల్గొన్నారు.

# దేశానికి అంబేద్కర్ చేసిన సేవలు మరువలేనివి

**పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ**



లక్షెట్టిపేట, ఏప్రిల్ 14 (ఉదయం ప్రతినిధి) అంబేద్కర్ అందరి వారని, ఆయన దేశానికి చేసిన సేవలు మరువలేనివని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ అన్నారు. సోమవారం 134వ అంబేద్కర్ జయంతి సందర్భంగా పట్టణంలోని ఊత్కూరు చౌరస్తా వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి సోమవారం పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ, ఎమ్మెల్యే మాట్లాడుతూ....అంబేద్కర్ ఎంతో కష్టపడి చదువుకుని ఉన్నత స్థాయికి ఎదిగారని, ఆయన ప్రపంచ దేశాలు గర్వించే విధంగా భారత రాజ్యాంగాన్ని రచించిన మహనీయుడన్నారు. ఆయన గొప్ప మేధావి అని కొనియాడారు. ఆయన కృషి వల్లే అందరికీ రిజర్వేషన్ల రూపంలో సమాన హక్కులు దక్కాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షులు రాజు, జనరల్ సెక్రెటరీ అల్లంపల్లి రమేష్, మాల మహానాడు మండల ప్రెసిడెంట్ దుంపల భాస్కర్, మాజీ మండల అధ్యక్షులు మాలెం చిన్నయ్య, అంబేద్కర్ యువజన సంఘం మండల ఉపాధ్యక్షులు బైరం లింగన్న, సీనియర్ నాయకులు మినుముల శాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ 134వ -జయంతి...

## గద్వాల ఎల్ఐసి కార్యాలయంలో,



(గద్వాల ఏప్రిల్ 14 వుదయం ప్రతినిధి)జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల నియోజకవర్గ కేంద్రంలోని ఎల్ఐసి కార్యాలయంలో సోమవారం రోజు సీనియర్ ఎల్ఐసి ఏజెంట్ రంగారావుఆధ్వర్యంలో డా. బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం సీనియర్ ఎల్ఐసి ఏజెంట్ రంగారావు మాట్లాడుతూ అంబేద్కర్ 1891 ఏప్రిల్ 14న ఒక పేద మహర్ కుటుంబంలో జన్మించి చిన్ననాటి నుండి తనను విద్యకు ఎంతమంది దూరం చేయాలని ప్రయత్నాలు చేసినా ఉన్నత విద్యతోనే దేన్నైనా సాధించగలమన్న ధైర్యంతో ముందుకు సాగుతూ ప్రపంచంలోనే అత్యున్నత విద్యను అభ్యసించి భారతదేశం పేరు చరిత్రలో లిఖించేలా అత్యున్నత శిఖరాలకు చేర్చిన ఘనుడు అంబేద్కర్ అన్నారు. ప్రముఖ రాజకీయ నాయకుడు తత్వవేత్త, రచయిత, ఆర్థికవేత్త, న్యాయనిపుణుడు, బహుభాషావేత్త, తత్వశాస్త్ర పండితుడు,సంఘ సంస్కర్త, భారతదేశంలో అంటరానితనం, సామాజిక అసమానత నిర్మూలనకు తన జీవితాన్ని అంకితం చేశారన్నారు భారతదేశంలోని దళితులు,వెనుకబడిన తరగతుల దూతగా ప్రజలు ఆయనను బాబాసాహెబ్ అని పిలిచేవారని భారత రాజ్యాంగాన్ని రూపొందించడంలో బాబాసాహెబ్ అత్యంత ముఖ్యమైన పాత్ర పోషించారని అందుకే ఆయనను రాజ్యాంగ పితామహుడని కూడా పిలుస్తారన్నారు. బాబాసాహెబ్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ఆయన ఆశయాల సాధనకు కృషి చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఎల్ఐసి కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలి

## జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్



గద్వాల ఏప్రిల్ 14 (వుదయం ప్రతినిధి) భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు. సోమవారం గద్వాల కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ వద్ద డా.బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా విగ్రహానికి జిల్లా కలెక్టర్ పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం సభను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నవభారత నిర్మాణం లో డా.బి.ఆర్.అంబేద్కర్ పోషించిన పాత్ర విశేషమైందన్నారు. సమాజంలో అంటరానితనం, బానిసత్వం, అస్పృశ్యతల నిర్మూలనకు, వివక్ష పై అలుపెరుగని పోరాటం చేసి, అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కులు కల్పించిన ఘనత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌కే దక్కుతుందని అన్నారు. అందరూ సమానంగా, ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు, రిజర్వేషన్లు, అన్ని వెనుకబడిన వర్గాలకు సమానత్వం రావడానికి ముఖ్య కారణం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పోరాటమే అని కలెక్టర్ అన్నారు. విద్యను వ్యక్తిగత అభివృద్ధి, సమాజ మార్పు, సమానత్వం సాధించడంలో కీలకమైన సాధనమని విశ్వసించి, వారి ఇచ్చిన విద్య ప్రాముఖ్యతను మనం కూడా అనుసరించి, సమాజంలో అభివృద్ధి సాధించడంలో భాగస్వామ్యం కావాలని అన్నారు. అనంతరం కలెక్టరేట్ కార్యాలయ ఆవరణంలో ఏర్పాటు చేసిన డా.బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొని అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాలలు చేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ నర్సింగ రావు, ఏఓ నరేందర్, జిల్లా బి. సి.సంక్షేమ శాఖ అధికారి రమేష్ బాబు, ఎస్సీ సంక్షేమ అధికారి సరోజ,

జిల్లా అధికారులు, కుల సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని మాపక వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ చేసిన : డీస్పీ మొగులయ్య



గద్వాల ఏప్రిల్ 14(వుదయం ప్రతినిధి)ఈ నెల 14 నుండి 20 తేది వరకు నిర్వహించే అగ్నిమపక వారోత్సవలను పురస్కరించుకొని గద్వాల డీస్పీ మొగులయ్య పోస్టర్ ని ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా డీస్పీ మొగులయ్య మాట్లాడుతూ అగ్ని ప్రమాదాల పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలని, అగ్ని ప్రమాదం జరిగిన వెంటనే అగ్ని మాపక శాఖ టోల్ ఫ్రీ నెంబర్ 101 కి కాల్ చెయ్యాలని సూచించారు. పోస్టర్ ఆవిష్కరణలో పాల్గొన్న గద్వాల్‌డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ వి. అశోక్ ఈ వారోత్సవాలలో ప్రజలు పాల్గొని అగ్ని ప్రమాదాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఫైర్ ఆఫీసర్ ఎం. రాకేష్, గద్వాల్ ఫైర్ స్టేషన్ సిబ్బంది వెంకటయ్య, ఎండి. గౌస్ పాషా, ఆనంద్, లక్ష్మన్న నాయుడు, సందీప్, మహేందర్, రవి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచన విధానాన్ని కొనసాగించాలి

**మాస్టర్ మధుకుమార్**



అలంపూర్ ఏప్రిల్ 14 (వుదయం ప్రతినిధి) భారత రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని అయిజ పట్టణం లోని అంబేద్కర్ విగ్రహానికి మధు మాస్టర్, వారి మిత్రబృందం పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా మాస్టర్ మధు కుమార్ మాట్లాడుతూ భావి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రతి పేదవాడికి సంక్షేమ ఫలాలు అందాలన్న ఉద్దేశంతో ఆనాడు భారత రాజ్యాంగ నిర్మాణానికి శ్రీకారం చుట్టి,ఓటు అనే ఆయుధాన్ని ప్రజల చేతికి ఇవ్వడం, సమాజాన్ని చైతన్య పరచడం ప్రతి పేదవాడికి రిజర్వేషన్లు అందాలని, సమ సమాజ నిర్మాణం చేపట్టాలని ఆనాడే ఆలోచించిన గొప్ప వ్యక్తి అని ఈ సందర్భంగా కొనియాడారు.ఈ కార్యక్రమంలో మధు మాస్టర్ మిత్ర బృందం, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ జయంతి

## బిజేపి జిల్లా మాజి అధ్యక్షులు రామచంద్రారెడ్డి



అలంపూర్ ఏప్రిల్ 14 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా భారతీయ జనతా పార్టీ మాజి అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో బిజేపి నాయకులు అయిజ పట్టణంలో భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జయంతి సందర్భంగా పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. మాజీ జిల్లా అధ్యక్షులు రామచంద్రారెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్.ను అడుగడుగునా అవమానించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది. అంబేద్కర్అంత్యక్రియలు ఢిల్లీలో జరగనివ్వకుండా ముంబైకి వారి పార్థివదేహాన్ని తరలించి, ఆ తరలింపుకయ్యే విమాన ఛార్జీల బిల్లులు చెల్లించాలని అంబేద్కర్ సతీమణి కి బిల్లులుపింపిన నీచాతినీచమైన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని విమర్శించారు .శ్యామా ప్రసాద్ ముఖర్జీ, పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ఆలోచనా విధానాన్ని బలపరిచిన అంబేద్కర్ కు, ఆయన ఆలోచనలకు గౌరవ ప్రధానమంత్రి నరేంద్రమోది ప్రభుత్వం తగిన గౌరవం ఇస్తోందని అన్నారు. భావితరాలకు అంబేద్కర్ చరిత్ర తెలిసేలా పంచ తీర్థాలను ఏర్పాటు చేయడంతో పాటు, దళితుడైన రామ్ నాథ్ కోవింద్ ను, ఆదివాసీ బిడ్డ ద్రౌపది ముర్ము గార్లను రాష్ట్రపతి చేసిందని తెలిపారు. అణగారిన వర్గాల్లో వెలుగులు నింపిన అంబేద్కర్కు భారతరత్న కోసం బిజెపి కృషిచేసిందని అన్నారు. అంబేద్కర్ అశయాలకు అనుగుణంగా 12 మంది దళితులకు, 27 మంది ఓబీసీలకు,8మంది మహిళలకు మోదీ ప్రభుత్వం తమ కేబినెట్లోచోటుకల్పించిందిని తెలిపారు. అంబేద్కర్ కలలను సాకారంచేస్తూ బడుగు బలహీన వర్గాల ప్రజలకు మోదీ ప్రభుత్వం అభివృద్ధిని పరిచయం చేసింది అని అన్నారు

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు మేడికొండ భీమ్ సేన్ రావు, లక్ష్మణ్ గౌడ్, బోయ వెంకటేష్, లక్ష్మణ్ ఆచారి, రాజశేఖర్, వీరేష్ గౌడ్, నర్సింహా ముదిరాజ్, సిటి.పాడు భీముడు, రాఘవేంద్ర, ఇంద్ర చారి, నర్సింహా, పింజరి ఇబ్రహీం తదితరులు పాలుగోన్నారు.

# ఘనంగా అంబేడ్కర్ జయంతి వేడుకలు



హనుమకొండ, ఏప్రిల్ 14(వుదయం జిల్లా ప్రతినిధి) : బాబాసాహెబ్ అంబేడ్కర్ జయంతి వేడుకలను వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. పరిపాలన విభాగం భవనం ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా ముఖ్యఅతిథిగా పాల్గొని అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అంబేడ్కర్ కు నివాళులర్పించిన వారిలో పరిపాలన విభాగం అదనపు డీసీపీ రవి, ఏఆర్ అదనపు డిసిపి సురేష్ కుమార్ తో పాటు ఏసీపీలు ఇన్స్ స్పెక్టర్లు, ఆర్. ఐలతో పాటు ఇతర పోలీస్ అధికారులు సిబ్బంది అంబేడ్కర్ కు ఘనంగా నివాళులర్పించారు.

# డాక్టర్ బి అర్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే విజయుడు



అలంపూర్ ఏప్రిల్ 14 (వుదయం ప్రతినిధి)అలంపూర్ నియోజకవర్గంలోని ఉండవెల్లి మండలం పుల్లూరు గ్రామంలో ప్రపంచ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే విజయుడు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూదేశదేశాలు పర్యటించి వారివారి రాజ్యాంగాలను పరిశోధించి ప్రపంచంలోనే అత్యున్నతమైన రాజ్యాంగాన్ని డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ మనకు అందించారని, దళితులకు రిజర్వేషన్ కల్పన వంటి విప్లవాత్మక అంశాన్ని రాజ్యాంగంలో పొందుపరిచారు,ఇది కేవలం సమాజంలో ఉన్న అసమానతలను దూరం చేయడానికి అని ఆయన తెలిపారు.

ప్రతి గుడిసెకు ప్రతి దళితుడికీ, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిన నాడే అంబేద్కర్ కల సాకారమవుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# వరంగల్ ప్రెస్ క్లబ్ లో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కు ఘననివాళి



హనుమకొండ, ఏప్రిల్ 14(వుదయం జిల్లా ప్రతినిధి) : భారత రాజ్యాంగ నిర్మాత, న్యాయ కోవిదుడు, రాజనీతిజ్ఞుడు, అంటరానితనం, వివక్షలపై అలుపెరగని పోరాటం చేసిన మహనీయులుభారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ గారి జయంతి సందర్భంగా గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో వారి చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. మహనీయుని ఆశయ సాధనకై పునరాంకితమవుతామని ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు అన్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బొల్లారం సదయ్య, కోశాధికారి బోల్ల అమర్, ఉపాధ్యక్షుడు బొడిగె శ్రీను, జాయింట్ సెక్రెటరీ డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్, టీయూడబ్ల్యూజే ఐజేయూ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంకణాల సంతోష్, రాంచందర్, తోట తిరుమల్, సాయి ప్రదీప్, దయాకర్, పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరివాడు

- వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య
- ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి
- ఘనంగా డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవం



హనుమకొండ, ఏప్రిల్ 14(వుదయం జిల్లా ప్రతినిధి) : భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఒక వర్గానికి మాత్రమే చెందిన వారు కాదని బిఆర్ అంబేద్కర్ అందరివాడు అని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. సోమవారం భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న బాబా సాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవం సందర్భంగా హనుమకొండ లోని అంబేద్కర్ విగ్రహానికి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, నగర మేయర్ గుండు సుధారాణి, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ ఛైర్మన్ సిరిసిల్ల రాజయ్య, వరంగల్ పశ్చిమ, స్టేషన్ ఘనపూర్, పరకాల, వర్ధన్నపేట ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కడియం శ్రీహరి, రేవూరి ప్రకాష్ రెడ్డి, కెఆర్ నాగరాజు, రాష్ట్ర హజ్ కమిటీ ఛైర్మన్ ఖుస్రూ పాషా, మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ అధికారి శ్రీలత, ఇతర అధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కడియం కావ్య మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ఆధారంగానే తమకు ఎంపీ, ఎమ్మెల్యేలుగా ఈ అవకాశాలు లభించాయని అన్నారు. రాజ్యాంగం ద్వారా దేశంలోని పౌరులందరికీ ఓటు హక్కు కల్పించిన ఘనత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దేనని పేర్కొన్నారు. రాజ్యాంగంలో హక్కులు, బాధ్యతలతో పాటు సామాజికంగా ఆర్థికంగా సమ సమాజం నిర్మించాలని ఆకాంక్షించారని అన్నారు. భారతదేశం అద్భుతంగా అభివృద్ధి సాధించాలని కాంక్షించి రాజ్యాంగం ద్వారా గొప్ప సందేశాన్ని ఇచ్చారని పేర్కొన్నారు. రాజ్యాంగం గొప్పతనాన్ని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచన విధానాన్ని గ్రామాల్లోని చివరి ఇంటి వరకూ కి తీసుకెళ్తున్నట్లు తెలిపారు. భారత రాజ్యాంగ నిర్మాతగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సమాజానికి గొప్ప సందేశానిచ్చారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దళిత, ప్రజాసంఘాల నాయకులు, ప్రజలు, అధికారులు పాల్గొన్నారు.

# భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి134వ జయంతికి ఘన నివాళులు



అలంపూర్ ఏప్రిల్ 14 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మున్సిపాలిటీ కేంద్రంలో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 134వ జయంతి సందర్భంగా పూలమాల లతో ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ అంబేద్కర్ అంబేద్కర్ కి నివాళులర్పించడం అంటే నిత్యజీవితంలో ఆయన ఆశయాలను అనుసరించడం అని అర్థం కేవలము వర్ధంతినాడు జయంతి నాడు మాత్రమే స్మరించుకొని నిత్యజీవితంలో వాటిని పాటించకపోతే ఏ వర్గాల ప్రజల ఉన్నతిని అభివృద్ధిని ఆయన ఆశించిన ఆశయం నెరవేరదు. భారత రాజ్యాంగం కల్పించిన అనేక హక్కుల్ని కాలరాస్తున్న నేటి తరుణంలో రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందని ముఖ్యంగా యువతపై ఉందని అంబేద్కర్ అంటే కేవలం ఎస్సీలకు మాత్రమే చెందిన వ్యక్తిగా ప్రచారం చేస్తున్నారని అది నిజం కాదని అంబేద్కర్ అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేయడానికి తీవ్ర కృషి చేశాడని తెలిపారు. ముఖ్యంగా బీసీలను రాజకీయంగా ఎదిగించడానికి రిజర్వేషన్ల కల్పన కోసం కృషి చేశాడని ఆ కృషిని ఆనాటి కాంగ్రెస్ నాయకత్వం అడ్డుకున్నదని మహిళా రిజర్వేషన్ కోసం మహిళా మహిళా హక్కుల కోసం హిందూ రోడ్డు బిల్లును ప్రవేశపెట్టి ఓడించినందుకు న్యాయ శాఖ మంత్రి కి రాజీనామా చేసిన అత్యంత జ్ఞానవంతుడు ప్రతిభావంతుడని ఐక్యరాజ్యసమితి ఆయనని ప్రపంచ మేధావిగా గుర్తించడం భారతదేశం గర్వించదగిన విషయమని ఈనాడు భారత దేశంలోని కాదు.

ప్రపంచమంతా ఆయన సేవల్ని కొనియాడుతూ ఆయన జ్ఞానాన్ని ఆకాశాన్ని అంటే విధంగా జ్ఞాన దీపాన్ని ప్రపంచమంతా వెలుగెత్తి సాటుతున్నారని అంత గొప్ప వ్యక్తి వారి ఆశయాలను నెరవేర్చడానికి ప్రతి ఒక్కరూ కంకణ బదులు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, వివిధ పార్టీల నాయకులు, అఖిలపక్ష కమిటీ నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు, బుడగ జంగం నాయకులు, ప్రజా సంఘ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

# పాలిటెక్నిక్ అధ్యాపకురాలి కి ఆర్థిక సహాయం!



హనుమకొండ, ఏప్రిల్ 14(వుదయం జిల్లా ప్రతినిధి) : జనవరి నెలలో రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన కోరుట్ల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మ్యాథ్స్ లెక్చరర్ వుప్పుల అర్చనను సోమవారం వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ పూర్వ విద్యార్థి సంఘం అధ్యక్షుడు ఈ.వి. శ్రీనివాస్ రావు, కోస్గి ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం. శ్రీనివాసులు, లెక్చరర్ సత్యనారాయణ, హన్మకొండ జిల్లా గెజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు దాసరి మురళీధర్ రెడ్డి పరామర్శించారు.ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న అనంతరం, ఆమె చికిత్స కోసం రూ. 30,000/ – ఆర్థిక సహాయాన్ని కోస్గి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ మరియు సిబ్బంది అందజేశారు.– మేకల అక్షయ్ కుమార్

ఓఎస్ఏ ప్రధాన కార్యదర్శి

# డాక్టర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

## బిజెపి మండల అధ్యక్షుడు జుబ్బురు రమేష్



అన్నపురెడ్డిపల్లి ఏప్రిల్ 14 :(వుదయం ప్రతినిధి ) అన్నపురెడ్డిపల్లి మండలం కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు జుబ్బూరి రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు బాల వెంకటరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి నాగల నరసింహ, ముఖ్య కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది...

